క్లుప్తంగా

లక్ష దీపోత్సవంలో పాల్గొనండి

మునిపల్లి(అందోల్): నర్సాపూర్ మండలం నృసింహపురంలోని ఆత్మానందాశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి భగవద్భక్త పరాగ పూజ్య పాద రాజయోగి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 27వరకు నిర్వహించనున్న లక్ష దీపోత్సవంలో పాల్గొనాలని ఆశ్రమ అధ్యక్షుడు భానుప్రకాష్ కోరారు. మండలంలోని కంకోల్, బుదేరా, గోపులారం, పొల్కంపల్లి గ్రామాల్లో దీపోత్సవంకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నిర్వాహకులు గోపాల్, నర్సింహులు, నారాయణ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

రాయికోడ్(అందోల్): కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాజీంపటేల్ అన్నారు. రాయికోడ్‌లో మండల బీఆర్ఎస్ యూత్‌వింగ్ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు భర్తీ చేయలేదని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని కోరారు. నాయకులు అంజి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభు, రాజిరెడ్డి, శివాజీరావ్ పాటిల్, రమేష్, వీరారెడ్డి, సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

జోగిపేట(అందోల్): ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అందోల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పాండు అన్నారు. స్థానిక నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎం మిషన్, బ్యాలెట్ యూనిట్, తదితర అంశాలపై వివరించారు.

బీజేపీని గెలిపించండి

జిన్నారం(పటాన్‌చెరు): బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్‌ను గెలిపించాలని ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘోరక్‌పూర్ ఎంపీ, సినీనటుడు రవికిషన్ పిలుపునిచ్చారు. నందీశ్వర్‌గౌడ్‌కు మద్దతుగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీఎస్పీ శ్రేణుల ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని జిన్నారం, జంగంపేట, వావిలాల, ఖాజీపల్లి గ్రామాల్లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా బుధవారం ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు సురేష్, నీలం లత, రాము, నర్సింహులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

సంగారెడ్డి టౌన్: మండల పరిధిలోని గుడితండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డీసీసీబీ వైస్‌చైర్మన్ పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ జెడ్పీటీసీ మనోహర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): దొంతి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్‌ఐ రవికాంత్‌రావు తెలిపారు. గ్రామానికి చెందిన పిట్ల శ్రీనివాస్ కొంత కాలంగా తాగుడికి బానిసై ఏ పని చేయకుండా ఉంటున్నాడు. దీంతో అతని తండ్రి ఈ నెల 19న మందలించాడు. 20న ఉదయం ఇంట్లో నుంచి చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పలు చోట్లలో వెతికినా ఆచూకి లభించకపోవడంతో బుధవారం శ్రీనివాస్ భార్య శ్రీదేవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు


పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న బీఆర్ఎస్ నేతలు

- సంక్షేమ పథకాలను వివరించండి
- ప్రజా ఆశీర్వాద సభకు తరలిరావాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

ఝరాసంగం(జహీరాబాద్): సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు ప్రజా ఆశీర్వాదసభకు హాజరుకానున్న సందర్భంగా మండలం నుంచి అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించి బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జి దేవిశ్రీప్రసాద్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, ప్రజాప్రతినిధులు జగదీశ్వర్, పరమేశ్వర్‌పాటిల్, విజేందర్‌రెడ్డి, నాయకులు ఎజాజ్‌బాబా, రాచయ్యస్వామి, సంతోష్‌కుమార్ పాటిల్, నర్సింహగౌడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వాదసభను విజయవంతం చేయండి

న్యాల్‌కల్(జహీరాబాద్): ఈనెల 23న జహీరాబాద్ పట్టణంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాదసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి దేవిప్రసాద్ అన్నారు. న్యాల్‌కల్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవిందర్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వైఎస్ ఎంపీపీ గౌసోద్దీన్, నాయకులు భాస్కర్, వెంకట్, బస్వరాజ్‌పటేల్, జనార్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, పాండురంగారావు పాటిల్, శివశంకరయ్యస్వామి, ఇసాంపటేల్, మక్సూద్ మియా తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువాలు కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, దేవిప్రసాద్


నర్సాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ సునీత తదితరులు

గెలిపించండి.. సేవ చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

కౌల్దారం(నర్సాపూర్): నర్సాపూర్ అభ్యర్థిగా రంగంపేటను మండలంగా ఏర్పాటు చేయడంలో తమ పార్టీ కట్టుబడి ఉందని, తనను గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీత రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని దుంపలకుంట చౌరస్తా, ఎనగండ్ల, వై.మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్ రంగంపేట, సదాశివ నగరం, చిన్నఘనాపూర్ గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మంజుల, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పై గ్రామాల సర్పంచ్‌లు వీరారెడ్డి, రమేశ్, సంతోష, మాధవి, సుజాత, ఇందిరా ప్రియదర్శిని, కిష్టాపూర్ సర్పంచ్ గోదావరి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మంచి స్పందన

నర్సాపూర్: సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపిస్తాయని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌ను వీడిన ఇద్దరు సర్పంచ్‌లు తిరిగి తమ పార్టీలో చేరారన్నారు. మున్సిపాలిటీలోని 9వ వార్డు కౌన్సిలర్ సునీత నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

కౌల్దారం(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామంలో నర్సాపూర్ అభ్యర్థి సునీతారెడ్డి ప్రచారం చేశారు. ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మంజుల, పైతర సర్పంచ్ సంతోష, ఎంపీటీసీ ఎల్లయ్య, కిష్టాపూర్ సర్పంచ్ గోదావరి, శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు గౌరీ శంకర్‌గుప్తా, సింగాయిపల్లి గోపి తదితరులు ఉన్నారు.


కౌల్దారం(నర్సాపూర్): ఎనగండ్ల ప్రచారంలో మాట్లాడుతున్న సునీతారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): బీఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి కోడళ్లు కృత్తికరెడ్డి, కీర్తి రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని మండల కేంద్రం హత్నూరలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరస్వామిగౌడ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలం సికింద్రాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు వీరేందర్, స్థానికులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): సునీతారెడ్డికి మద్దతుగా ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

కోహీర్(జహీరాబాద్): మండల పరిధిలోని బడంపేట గ్రామంతో పాటు బడంపేట తండాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులుయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. బడంపేట రాచన్నస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు రాజుస్వామి, శివరాజ్‌స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, శివమూర్తిస్వామి, నాగరాజు, నాగరాజుస్వామి, శెట్టి జైపాల్ పాల్గొన్నారు.

చాల్కి గ్రామంలో..

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని చాల్కి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

జిన్నారం(పటాన్‌చెరు): ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఊట్ల, సోలక్‌పల్లి, రాళ్లకత్వ, శివానగర్, అండూర్, జిన్నారం, కొడకంచిలో ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, ఎంపీపీ రవీందర్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రవినాయక్ ఆధ్వర్యంలో తాళ్లపల్లి, శంకర్, సిత్యా, నాను, బిక్యా, గేమ్‌సింగ్, తుక్యా తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు మహేందర్‌రెడ్డి, విరేశ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, నరేష్, రాంచెందర్, కిషన్, బుచ్చనాయక్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తో అన్నివర్గాలకు న్యాయం

- చెరుకు రైతుల సమస్యలు పరిష్కరిస్తాం
- హామీల అమల్లో బీఆర్ఎస్ విఫలం
- జహీరాబాద్‌ను అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ అన్నారు. వస్తున్నా.. మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అనంతసాగర్, జునేగావ్, ఏడాకులపల్లి, కొల్లూర్, కంబాలపల్లి, గుంతమర్పల్లి, సంగం (కె), నర్సాపూర్, కప్పాడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే జహీరాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర అనికల్ ఎమ్మెల్యే శివన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావుపాటిల్, వైస్ ఎంపీపీ మల్లన్నపాటిల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌పాటిల్, నాయకులు నందప్ప, మోహన్‌రెడ్డి, సంగ్రాం పాటిల్, మారుతిరావుపాటిల్, ఉదయ్‌శంకర్‌పాటిల్, ముల్తాని, శ్రీనివాస్, మల్లన్నపాటిల్, మహేందర్, సంగమేశ్వర్, అశ్విన్‌పాటిల్, నగేష్‌పాటిల్, రాజు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్


చంద్రశేఖర్‌కు గొర్రెపిల్లను బహూకరిస్తున్న నాయకులు

కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం

ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని కక్కర్‌వాడ, కుప్పానగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలను వివరించారు. నాయకులు రాజ్‌కుమార్ స్వామి, రవి, రఘు, ప్రకాశం, భీమన్న, యాదయ్య పాల్గొన్నారు.


కుప్పానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

- రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ
- బీజేపీకి గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, 11సార్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌కు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలు చేసిన అభివృద్ధి ఏమిటో గమనించాలని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల, వెలిమెల తండా, ఈదుల నాగులపల్లి, కొల్లూరు, కొల్లూరు తండా, ఉస్మానగర్ వార్డుల్లో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ కోసం తెల్లాపూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చి మెరుగైన పరిపాలన అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, పార్టీ అధ్యక్షులు దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, సుచరిత కొమరయ్య, చిట్టి ఉమేష్, శ్రీశైలం, బాబ్జి, జ్యోతి శ్రీకాంత్ రెడ్డి, లచ్చిరామ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, రమేష్, నరసింహ, శ్రీపాల్, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీకి స్థానం లేదు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మతతత్వమే ఎజెండాగా పనిచేస్తున్న బీజేపీకి తెలంగాణలో స్థానంలేదని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గడీల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు కోటే శంకర్, భారతినగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నె శ్రీకాంత్, జిన్నారం మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్, పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజుయాదవ్ తదితరులు మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో భారతినగర్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

పటాన్‌చెరు: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తుమ్మల రుశ్వంత్‌రెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగమయ్య కాలనీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, బిజిలి శ్రీరాములు, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పెద్దింటి దీపక్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ సభ్యులు నిఖిల్‌రెడ్డి, సుశాంత్‌రెడ్డి, బోయిని సందీప్, బీఆర్ఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

సొంతగూటికి కౌన్సిలర్ మల్లేష్

ఇటీవల పార్టీ మారిన అమీన్‌పూర్ మున్సిపాలిటీ 19 వార్డు కౌన్సిలర్ సదువుల మల్లేష్ బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నరసింహగౌడ్, సీనియర్ నాయకులు సపానదేవ్, విజయభాస్కర్‌రెడ్డి, మాణిక్య ప్రభు, రామచంద్రారెడ్డి, శీనయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేరు

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పటాన్‌చెరు కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో బీఆర్ఎస్ నేత విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, నాయకులు మల్లేష్‌యాదవ్, బబుల్‌రెడ్డి, ముత్యాలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి గ్రామ పరిధిలోని న్యూటౌన్ కాలనీకి చెందిన పలువురు యువకులు నిజాముద్దీన్‌బాబా ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత గడీల శ్రీకాంత్‌గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముత్తంగి, ఇస్నాపూర్ మొబైల్‌షాప్స్ అసోసియేషన్ సభ్యులు, హ్యామండ్ పవర్ సొల్యూషన్ లిమిటెడ్ కార్మిక యూనియన్ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. పటాన్‌చెరు వైస్‌ఎంపీపీ స్వప్నశ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, మెరాజ్‌ఖాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, వార్డుసభ్యులు అంజద్, రవి, షకీల్, సల్మాన్, ఎస్ఆర్‌కే యువసేన సభ్యులు పాల్గొన్నారు.


అమీన్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి


తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శంకర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మహిపాల్‌రెడ్డి

ఆశీర్వాదసభను విజయవంతం చేయండి

పటాన్‌చెరు/పటాన్‌చెరు టౌన్: పట్టణ పరిధిలోని ఎల్లంకి కళాశాల సమీపంలో ఎస్సార్ గ్రౌండ్స్‌లో నేడు నిర్వహించనున్న ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సభా ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సభ ఏర్పాట్ల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని, పెద్దరికం కాపాడుకోవాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పోటీ చేయవచ్చన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా స్థానిక నాయకులు బుధవారం ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో వైస్‌ఎంపీపీ మంజుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ స్వాతి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కానుకుంట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

జహీరాబాద్ అభివృద్ధికి పాటుపడతా

జహీరాబాద్: జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని బీజేపీ అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహ్ అన్నారు. నియోజకవర్గం కేంద్రంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరకు రైతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా నారింజ జలాలను సాగుకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక మాజీ సీఎం యెడియూరప్పను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యేలు శైలేంద్ర బెల్దాడే, ప్రభుచౌహాన్, రిటైర్డ్ ఐఏఎస్ రత్నప్రభ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, జగన్నాథ్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌పాటిల్, వీరారెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, అరుణ కౌలాస్, అర్చన సారడా, అనిత స్వామి, శోభారాణి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించండి

జోగిపేట(అందోల్): రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఉదయ్ బాబూమోహన్ అన్నారు. అందోల్- జోగిపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, రామగౌడ్, నవీన్, శేఖర్‌గౌడ్, సాయి, మహేందర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం..

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉదయ్‌బాబూమోహన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, తాలెల్మ సర్పంచ్ లింగాగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం, సయ్య సాయి, నవీన్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నర్సాపూర్ రూరల్: మండలంలోని అవంచలో జాతీయ ఫార్మా వారోత్సవాల్లో భాగంగా బుధవారం విష్ణు ఫార్మా కళాశాల, బీవీఆర్ఐటీ కళాశాలలోని సెంటినియల్ హెల్త్ కేర్, నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ మీర్జా, ఫార్మా కళాశాల విద్యార్థులు గ్రామస్తులకు ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేసి, కావాల్సిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కళాశాల సర్పంచ్ కరుణాకర్, విష్ణు ఫార్మా కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజశేఖర్, ఫిహొద్దీన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గాయత్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.